# దాహం

రచయిత్రి :
శ్రీమతి బాలతిరుపుర సుందరి.

( గత సంచిక తరువాయి )

సరే పదండి వెళ్దాం అంది రాధిక.

ఇల్లు సమీపిస్తూ లోపల లైట్లు వెలుగుతుండడం చూసి ఫరవాలేదు ఇస్తారు అనుకున్నారు. కాని దానికి ముందు వైపొక ద్వారం ప్రక్కకి ఇంకొక ద్వారం వున్నాయి. ముందువైపున్న ద్వారానికి ముందుగా చదరపు గల్లులా కటకటాలుండి వెనకద్వారం వుంది.

ఇటు వెళదాం అంటూ ముందుకి దృష్టి సారించింది రాధిక.

అటు తలుపు తీసునట్టుంది అంటూ శారద వెనకవైపు వెళ్ళి కొంచెం తోసింది. ఉఫ్! లేదు అంటూ మూతి బిగించి ముందువైపుకి నడిచింది.

ముందు గదిలో లైటు వెలుగుతోంది కాని ఎవరూ లేకపోవడంతో 'టకటక' మని తలుపుమీద తట్టేరు.

'ఎవరూ' అంటూ 8, 10 వయసుగల మగపిల్లలిద్దరూ కటకటాలలోంచి తొంగిచూసేరు.

ఏంలేదు బాబూ! మాకు చాలా దాహంగా వుంది, మంచినీళ్ళిస్తారా? అంటూ అడిగింది రాధిక.

మంచినీళ్ళా! మీరెవరండీ అంటూ అడిగేరు.

మేమెవరమయితే నీకెందుకోయ్, అంది పిల్ల డిటెక్టివ్స్‌లాగ ఫోజులు పెడుతూ. ఎవరూ కాదు బాబూ, దాహంవేస్తే మంచినీళ్ళకొచ్చాం, త్రాగడానికి అంది సరళ విసుగెత్తిన ధోరణిలో.

'ఉండండి' అంటూ లోపలికిపోయేరు.

5 నిమిషములు గడిచినా రాలేదు, లోపల ఎవరో పెద్దలన్న మాటలు వినిపించేయి.

ఇంతట్లో ఇద్దరూ వస్తూ కనిపించేరు.

వాళ్ళ చేతుల్లో చెంబూ, గ్లాసులు ఆశించిన శారద ఆశగా చూసి, అల్లాంటి వేమీ లేకపోయేసరికి నిరుత్సాహంతో వాళ్ళవైపు చూస్తూ వుండిపోయింది.

ఓరి పిడుగుల్లారా! అన్నట్టు చూసింది సరళ.

వాళ్ళు ఒక్కొక్క గది చొప్పున్న దాటుకొని వస్తూ అన్నింటిలోని లైట్లు వెలిగిస్తూ కటకటాలు చేరేరు.

వాళ్ళ ధోరణిచూసి, యిస్తారు కాబోలు అని ఆశగా చూశేరు

ఇదంతా చేసి, ఏమండీ మా అమ్మగారు ఎక్కడికో వెళ్ళేరండి, అన్నారు.

పోనీ, మీరు ఇవ్వండి బాబూ అన్నారు. నీళ్ళుకారి పోతూ. మేమా? ఎలా యివ్వటం. ఈ తలుపులు తాళంపెట్టి వెళ్ళింది అమ్మ. మా దగ్గిర తాళాలు లేవు. మీరు మరెలా తాగుతారు అన్నారు పెద్ద పుణ్యాత్ముల్లా.

అయ్యోర్యారామా! అనుకుంటూ నీరసంగా మెట్లు దిగుతూ రాధి ఇదెక్కడి మనుషులే, మంచినీళ్ళు ఇస్తే పుణ్యం చుట్టుకుంటుందనా అలా లేవనేసారు. నే నెప్పుడూ చూల్లేదు విన్లేదు సుమా. పోని చిన్నవాళ్లనుకుందామన్నా లోపల పెద్దవాళ్ళున్న జాడలున్నాయి. మంచినీళ్ళిస్తే పుణ్యం వస్తుంది ఏ పరిస్థితిలోకూడా లేవనకూడదంటారు కదూ! అయినా ఏమిటో చాలా ఘోరంగా వుంది సుమి నేటి పరిస్థితి సర్లే ఇంతకీ మన దాహం తీర్చే సాధుడే లేడా అంది సరళ.

పిన్నీ! బామ్మగారున్నారు కదా అన్నారు పిల్లలు ఎందుకు నీళ్ళు ఇవ్వలేదన్న సందేహంతో.

వాళ్ళ మాటలకి నలుగురూ మొహాలు చూసుకున్నారు.

అవునే బాబూ! నే నాశ్చర్యంలోంచి తేరుకోలేక పోతున్నాను. అంత భయమెందుకు? మన మెవరనుకున్నారు చెప్మా. కొంపదీసి దొంగలం అని అనుకోలేదు కదా! పైకివచ్చి చూసి ఇవ్వొచ్చు కదా! ఏమో! ఇల్లాంటివాళ్ళే కొంచెం పైకి డాబుగా కనబడేసరికి సర్వ సకల మర్యాదలు చేస్తారు. ఇలాటి వాళ్ళకి దొరబాబులే ఎప్పుడో ఒకప్పుడు శాస్తి చేయాలి, అన్నది కోపాన్ని దాచుకోలేని సుధ.

ఛ్ఛ వాళ్ళనని ఏమి లాభమే కెథవ కాలం అలా వుంది. దౌర్జన్య, పెచ్చుపెరిగి, న్యాయం, ధర్మం అన్న పదాలే అర్ధం తెలియకుండా పోతూవుంటే, నువ్వు దాహం, పుణ్యం అంటూ అమ్మమ్మ కబుర్లు చెప్తావ్.

అయినా నే నెప్పుడూ ఎరుగని అనుభవం జరిగింది. నా జన్మలో మర్చిపోలేను అంది శారద.

అవుననిపించింది ఎవరి మనసుల్లో వాళ్ళకి.

సరే! ఈ రోజు ప్రాణాలతో ఇల్లు చేరేటట్లులేదు అనుకున్నారు.

కొంతదూరం నడిచేసరికి దూరంగా ప్రక్కగా ఐస్ బండి కనపడింది. పోనీ ఐస్ కొనుక్కుందాం అంటూ అటు పరుగె త్తేరు.

ఏయ్! అబ్బాయ్ ఆరు ఐస్‌లు ఇవ్వు అంది దర్జాగా సంతోషం వుట్టిపడుతున్న గొంతుకతో సరళ.

డబ్బులు లెక్క పెట్టుకుంటూ తలె త్తినవాడి వాలకం చూస్తే లేవని అనుమానపడింది రాధిక.

అలాగే వాడు; అయ్యో లేవమ్మా ఇప్పుడే అయిపోయి అన్నాడు.

అప్పుడు చూడాలి సరళ మొహం వర్ణనాతీతం ఓటమిని భరించలేని సరళ కిక్కురుమంటే ఒట్టు.

నీరసంగా నత్తునడగా అడుగులేస్తూ రాధా నీకు పుణ్యం వుంటుందే. ఎలాగైనా నీళ్ళిప్పించవే! లేకపోతే ఈ 'అడ్' ఎక్కలేను. తెలియక వచ్చేను వెధవ రామక్రిష్ణా మెషిన్ అంటూ తన కోపాన్నంతా పాపంచీచ్ మీద పెట్టింది సరళ.

నేనేం చెయ్యనే కొంచెం ఓపికపడితే చెరుకురసం తాగుదాం. అయినా ఇదెక్కడి ఖర్మే ఎక్కడికెళ్ళినా అక్కడే-లేవనే జవాబే అంది రాధిక.

రెండడుగులు వేసేసరికి ఒక ఇంట్లోంచి సందడిగా, లైట్లు వెలిగివుండటం చూసి నలుగురూ మొహాలు చూసుకున్నారు ఇక్కడ ట్రైచేద్దామంటూ.

గేటు తీసుకొని లోపలికి అడుగులేసేసరికి భవ్, భవ్

No. 4964

పవర్‌వారి మూడు రత్నములు

పవర్‌సకూల్ పవర్‌సబ్యూటి

మా ప్రత్యేక తయారింపులు : మాచ్ లెస్ పైలెట్ పవర్ ఇంటర్‌లాక్ బాలాజీ ఫేన్సీ జెట్టీలు మరియు కలర్ శర్టులు.




ఇవిగో :...

మీకు హాయినిచ్చే

బ్రైట్ లుక్ బ్రేసరీస్



బనియన్ల తయారీలలో...ఇదొక అపూర్వ కాక...

- కెమి బనియన్లు -

—: వివరములకు :— Phone : 20810

POWER HOSIERIES, Tirupur-638 604.

మంటూ ఆల్సేషియన్ కుక్క పైన పడబోయింది, క్రింద పడబోతూ నిలద్రొక్కుకున్నారు.

ఎవర్రా! రాజా! అంటూ లోపల్నుంచి బామ్మగారొచ్చేరు.

ఫరవాలేదు! బామ్మగారు కదూ! పుణ్యంమీద నమ్మకం వుంటుందని ఈసారి సుధ, బామ్మగారూ చాలా దాహంగా వుంది, మంచినీళ్ళిప్పిస్తారా మీకు పుణ్యం వుంటుంది అంది మర్యాదగా.

అయ్యో ఎంత మాటమ్మా ఇస్తాను కూచోండి అంది.

'ఎక్కడా' అనుకుంటూ ప్రక్కనేవున్న సిమెంటు బెంచీపైన కూలబడ్డారు.

బాగా డబ్బున్న వాళ్ళలా వున్నారు అనుకున్నారు.

ఇంతలో కూచున్నదల్లా ఒక్క వుదటున లేచి లోపలికి అడుగుపెట్టబోయి భవ్ మనడంతో వెనక్కడుగు వేసింది. కాని తొంగి చూస్తూ వుండిపోయింది.

ఏయ్! రాధా తల్లీ ఇలా కూర్చో, నువ్వలా చూస్తే నిజంగా మనల్ని అనుమానిస్తారు! బాబ్బాబు ఇలా రావే! నీళ్ళు తాగేక చూద్దూగాని అంది అప్పటికే బాగా దెబ్బతిన్న సరళ.

ఉండవే చక్కగా అంది.

ఇంతట్లోకి పెద్ద వెండిచెంబు, నాలుగు గ్లాసులతో ప్రవేశించారు బామ్మగారు.

నీళ్ళు యిస్తున్న ఆవిడవైపు కృతజ్ఞతగా చూసేరు.

బామ్మగారూ ఈ యింటిలో సంగీతం కాని నృత్యం కాని చెపుతారా అంది రాధిక.

అబ్బే! లేదే!, అన్నారు.

మరేం లేదు! ఎంచక్కా పెద్ద సరస్వతీ బొమ్మచుట్టు పువ్వులు, అగరొత్తులు చూసి అనుమానం వచ్చింది అంది రాధిక.

ఇదేదో కాకా పడుతోంది. అనుకుంటూ లోపలికి తొంగి ఆశ్చర్యపడి జవాబుకోసం బామ్మగారివైపు చూశారు.

అదా! తల్లీ చాలా పాతది ఎప్పట్నుంచో పగలకుండా కాపాడుకొస్తున్నాం అన్నారు.

చాలా బాగుందండీ అని చాలా థేంక్సండి అని రాధిక అంటే, 'నీ సెత్తి' అని గొణిగి మా దాహంతీర్చి చాలా పుణ్యం చేసుకున్నారు బామ్మగారూ. ఇక్కడెవరో మనుషులుండి లేవన్నారు.

నమస్కారమండీ! అంది సరళ.

అయ్యో భాగ్యం తల్లీ, జాగ్రత్తగా వెళ్ళిరండి అని ముసుగు సవరించుకుంటూ లోపలికి వెళ్ళిపోయేరు.

★

బుర్రిపాలెం బుల్లోడు

చిత్రంలో

కృష్ణ, పండరీబాయి.

★

